రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా వ్యాప్తంగా రౌడీ షీటర్లకు, నేరచరిత్ర కలిగినవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంటుందని పోలీసు అధికారులు హెచ్చరించారు. భవిష్యత్తులో ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించినా లేదా ప్రజలకు ఇబ్బందులు కలిగించినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రౌడీ షీట్ రద్దు చేయకుండా మరింత కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. నేరాల వల్ల కలిగే పర్యవసానాలు, కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలపై వారికి అవగాహన కల్పించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.

సాయం అందేనా?

- అన్నదాతకు తప్పని నిబంధనలు
- 33 శాతం నష్టం దాటితేనే పరిహారమట
- నేడు జిల్లాలో కేంద్ర బృందం పర్యటన
- సాయం కోసం రైతుల ఎదురుచూపు

నేలనంటిన వరి చేలు(ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - రాజోలు

మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో అపార నష్టం జరిగింది. తుపాను సమయంలో వీచిన గాలులు పంటలపై తీవ్ర ప్రభావం చూపాయి. ఎక్కడికక్కడ నేలవాలిన పొలాలు, చెట్లు, దెబ్బ తిన్న ఇళ్లు ఇలా వివిధ సమస్యలతో ప్రజలు ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు మంగళ వారం కేంద్ర బృందం రానున్నది. సాధ్యమై నంత ఎక్కువ సాయం చేస్తుందన్న ఆశతో రైతులు ఎదురు చూస్తున్నారు.

జిల్లాలో 1.61 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు జరిగితే 73,822 ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. ముఖ్యంగా మొంథా తుపాను రైతులను నట్టేట ముంచింది. కోత దశలో ఉన్న పంట ఎక్కడికక్కడ నేలపాలైంది. చేతికొచ్చే దశలో ఉన్న పంటలకు తీరని నష్టం వాటిల్లింది. తుపాను మిగిల్చిన నష్టం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. సాయం చేయాల్సిన ప్రభుత్వం ఆదుకుంటోందా అంటే అదీ లేదు. బయటకు కనబడని నష్టాన్ని గుర్తించడం లేదు. 33 శాతం కన్న తక్కువ నష్టం ఉందని జాబితాలో నుంచి రైతులను తీసేసింది. జిల్లాలోని ముమ్మిడివరం, రామచంద్రపురం, కొత్తపేట, పి.గన్నవరం, రాజోలు మిగతా నియోజక వర్గాల్లో ఓ మాదిరి నష్టం సంభ వించింది. మిగిలిన ప్రాంతాల్లో పెద్ద ఎత్తునే పంటకు నష్టం వాటిల్లింది. అధికారుల ప్రాథ మిక లెక్కల ప్రకా రం 73,822 మంది రైతులకు సంబం ధించి పొలాలు ముంపు నకు గురయ్యాయి.

తుపాను ప్రభావంతో గాలులకు పడిపోయిన కొబ్బరిచెట్టు(ఫైల్‌ఫొటో)

చి'వరి'కి ఇలా..

ఎన్యుమరేషన్ పూర్తి చేసేసరికి జిల్లాలో 4,356 మంది రైతులకు చెందిన 1,429 హెక్టార్లలో పంట మాత్రమే నష్టం వాటిల్లినట్టు యంత్రాంగం నిర్ధారించింది. హెక్టార్‌కు రూ.25 వేలు చొప్పున జిల్లా వ్యాప్తంగా రూ.3.8 కోట్ల మేర పరిహారం అవసరమైని అధికార యంత్రాంగం ప్రభుత్వా నికి నివేదికను నివేదించింది. ఉద్యా నవనం 3,935 ఎకరాలలో పంట నష్టం వాటిల్లింది. అధికారులు మాత్రం ప్రభుత్వం నిబంధనల ప్రకారమే ముందుకెళ్తామని చెబుతున్నారు. 33 శాతం కన్నా ఎక్కువ నష్టం జరిగిన పంటనే లెక్కలోకి తీసుకోవాలని చెప్పడంతో ఏం చేయలేకపోతున్నామని అధికారులు చేతులెత్తుస్తున్నారు. ఇక గుర్తించిన నష్టానికి పరిహారం అంతంతమాత్రమే. ఎకరాకు రూ.25 వేలకు పైగా పెట్టుబడి పెడితే ప్రభుత్వం 2.5 ఎకరాలకు రూ.25 వేలు ఇస్తామని చెబుతోంది. అంటే పెట్టిన పెట్టుబడి సైతం రాని పరిస్థితి నెలకొంది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి అందే సమయంలో నోటి కాడి కూడు లాక్కున్నట్టు అయ్యిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట కళ్లెదుటే నీటిపాలవ్వడంతో రైతులు గుండెలు బాదుకుంటున్నారు.

జిల్లాలో పంట నష్టాలు ఇలా..

పంట పేరు	నష్టం(ఎకరాల్లో)
నేలనంటిన వరి	55,115
నీట మునిగిన వరి	21,594
అరటి	3379.90
కూరగాయలు	450.71
బొప్పాయి	43.48
పువ్వులు	39.53
పసుపు	19.76
తమలపాకు	7.90
కొబ్బరి	950(చెట్లు)

నిబంధనల పేరుతో కాకి లెక్కలు కాకుండా క్షుణ్ణంగా పరిశీలించి ఈసారైనా రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

43,900 ఎకరాలకు మాత్రమే..!

జిల్లాలో 1.61 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు జరిగితే కేవలం 43,900 ఎకరాలు మాత్రమే పంటల బీమా పరిధిలోకి వచ్చాయి. ఎకరాకు రూ.76 చొప్పున స్వల్ప ప్రీమియం చెల్లిస్తే సరిపోయేది. దీనికి ఆగస్టు 15 వరకు మాత్రమే అవకాశం కల్పించారు. ప్రీమియం చెల్లించాలంటే పంట ఈ క్రాప్లో నమోదై ఉండాలి. అప్పటికీ ముమ్మరంగా వరినాట్లు సాగడంతో రైతులు గడువులోగా ప్రీమియం చెల్లించలేకపోయారు. ప్రస్తుతం మొంథా తుపాను కారణంగా జిల్లాలో 73 వేల ఎకరాలకు పైగా వరి పంటకు నష్టం వాటిల్లింది. దీంట్లో కేవలం 20-25 వేల ఎకరాల విస్తీర్ణం మాత్రమే బీమా పరిధిలోకి వచ్చింది. జిల్లాలో 80 శాతం మంది కౌలు రైతులు పంట పండిస్తున్నారు. దీంతో నష్ట పోయిన రైతులకు ఇస్తే అది భూమి ఉన్న రైతులకు చెందుతుంది. పంట పండిన పండక పోయిన గుత్త ఇచ్చే కౌలు రైతులకు మొండు చేయి చూపుతున్నారు. అలా కాకుండా ఆరుగాలం కష్టపడి సాగు చేసిన కౌలు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కౌలు రైతులు కోరుతున్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

పారదర్శకతతో అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి - అమలాపురం

పిజిఆర్ఎస్‌కు వచ్చిన ప్రతీ అర్జీకి పారదర్శకతతో కూడిన పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సుమారు 230 అర్జీలను ప్రజల నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా క్షేత్రస్థాయిలో విచారించి నిర్ణీత గడువు లోగా పరిష్కారం చూపాలన్నారు. ఒక్కోసారి ఫిర్యాదు పరిష్కారానికి కొంత సమయం అవసరం ఉన్నప్పుడు సంబంధిత విషయాన్ని ఫిర్యాదుదారులతో స్వయంగా అధికారులు మాట్లాడాలన్నారు. ఫిర్యాదులు తమ పరిధి లోనివి కానప్పుడు వెంటనే సంబంధిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని, అర్జీలు రీఓపెన్ కాకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. డిఆర్ఒ కె.మాధవి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా ప్రజలకు పరిపూర్ణమైన పరిష్కారాలను అందించడమే లక్ష్యంగా అధికారులు పని తీరు ఉండాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి స్పెషల్ మానిటరింగ్ చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.మమ్మీ, డిఎల్‌డిఒ రాజేశ్వరరావు, ఇతర జిల్లాస్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కేంద్ర బృందం పర్యటన

ప్రజాశక్తి - అమలాపురం

మొంథా తుపాను ప్రభావంతో జరిగిన పంట నష్టంను పరిశీలించేందుకు మంగళవారం కేంద్ర పంట నష్టాల అంచనా బృందం జిల్లాలో పర్యటిస్తున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో కేంద్ర బృందం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట మండలంలో కేంద్ర బృందం పర్యటించ నున్నదని తెలిపారు. జిల్లావ్యాప్తంగా పంట నష్టాలపై చిత్రీకరించిన ఛాయాచిత్రాలతో జరిగిన పంట నష్టాలు ప్రతిబింబించేలా ఎగ్జిబిషన్‌ను కొత్తపేటలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంట నష్ట అంచనాలపై వీడియో క్లిప్పింగులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపొందించాలని సూచించారు. పంట నష్టాలపై సంబంధిత అధికారులు జిల్లాలో తుపాను ప్రభావంతో సంభవించిన పూర్తి నష్టాల వివరాలను కేంద్ర బృందం సభ్యులకు వివరించాల్సి ఉంటుందన్నారు. ఆయా ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు శాఖల వారీగా జరిగిన నష్టాన్ని వివరించాలని ఆదేశించారు. రంగు మారిన ధాన్యం తేమ శాతాలను బృంద సభ్యులకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ కె.మాధవి, ఆర్‌డిఒ పి.శ్రీకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎవిఎస్.రాజన్, పంచాయతీ రాజ్ ఎస్ఇ పి.రామకృష్ణారెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఇ బి.రాము, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ. బి.రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - అయినవిల్లి

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ

మండలంలోని నల్లచెరువు గ్రామంలో నాబార్డ్ నిధులు రూ.65 లక్షలతో నిర్మించే బిటి రోడ్డుకు ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నల్లచెరువు గ్రామ ప్రజలు బిటి రోడ్డును నిర్మించాలని కోరారని, వారి కోరిక మేరకు నేడు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తెస్తామన్నారు. గత 30 సంవత్సరాలుగా ఈ రహదారి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనంగా మారుతుందని, త్వరలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో డ్రెయినేజీ పనులను ఆధునికీకరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మిడ్డే మీల్స్ ప్రయివేటీకరణ ఆపాలి

ప్రజాశక్తి - అమలాపురం

పిజిఆర్‌ఎస్‌లో వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

జిల్లాలోని అమలాపురం, ఆలమూరులలో సెంటర్ కిచెన్ పేరుతో మధ్యాహ్న భోజన పథకం ప్రయివేటీకరణ ఆపాలని మధ్యాహ్న భోజన పథక కార్మిక సంఘం డిమాండ్ చేసింది. సోమవారం యూనియన్ నాయకులు కలెక్టరేట్‌లో జరిగిన పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.నాగవరలక్ష్మి మాట్లాడుతూ 22 సంవత్సరాల నుంచి అనేక ఇబ్బందులు పడుతూ మధ్యాహ్న భోజన పథక కార్మికులు పిల్లలకు వేడివేడిగా వండి వడ్డిస్తున్నారని అన్నారు. ఇప్పుడు సెంటర్ కిచెన్ పేరుతో వారి పొట్ట కొట్టొద్దని కోరారు. సెంటర్ కిచెన్ పేరుతో ఒక మండలంలో స్కూళ్ల అన్నింటికీ ఒకచోట నుంచి వండి పంపించడం వల్ల పిల్లలు ఆరోగ్య సమస్యలకు గురవుతారని అన్నారు. సెంటర్ కిచెన్ పేరుతో స్వచ్ఛంద సంస్థలకు ఈ పథకం అప్పగించవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకురాలు లోవలక్ష్మి, సిఐటియు నాయకులు భాస్కరరావు, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కుసుమ, రాణి పాల్గొన్నారు.

'నాణ్యమైన కోళ్లనే విక్రయిస్తున్నాం'

ప్రజాశక్తి - రామచంద్రపురం

తన పౌల్ట్రీ స్టాక్ పాయింట్‌లో నాణ్యమైన కోళ్లనే విక్రయిస్తున్నామని పౌల్ట్రీ స్టాక్ పాయింట్ యజమాని ఎంవివి.సత్యనారాయణరెడ్డి తెలిపారు. తన పాయింట్‌లో చచ్చిన కోళ్లను అమ్ముతున్నట్లు తనపై ఫిర్యాదు చేసిన వ్యక్తి తాను లేని సమయంలో కోడిని కొనుగోలు చేసి గుమస్తాతో మాట్లాడి వెళ్లిపోయాడని తెలిపారు. తాను గత 25 ఏళ్లుగా కోళ్ల అమ్మకాలు కొనసాగిస్తున్నామని, ఇప్పటివరకు ఏ విధమైన ఫిర్యాదులు రాలేదన్నారు. సుదూర ప్రాంతాల నుంచి కోళ్ల స్టాక్ పాయింట్లకు వచ్చే సమయంలో ఒకటి రెండు చనిపోవడం సహజంగా జరుగుతుందని, అయితే స్టాక్ పాయింట్ కి వచ్చిన తర్వాత వాటిని తొలగించి మిగిలిన ఆరోగ్యంగా ఉన్న కోళ్లను విక్రయిస్తామని అన్నారు. లేనిపోని ఆరోపణలు చేసిన వ్యక్తి వినియోగదారులను అయోమయానికి గురి చేసేలా ఉన్నాయన్నారు.

సర్పంచ్ ఊర్మిళాదేవి కృషి అభినందనీయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

సర్పంచ్‌కి వినతిపత్రం ఇస్తున్న చేనేత కార్మికులు

విలసవిల్లికి చెందిన చేనేత కార్మికుల అభివృద్ధి, సంక్షేమానికి సర్పంచ్ సలాది ఊర్మిళదేవి చేసిన కృషి అభినందనీయమని పలువురు కొనియాడారు. సోమవారం విలసవిల్లికి చెందిన చేనేత కార్మికులు సర్పంచ్ ఊర్మిళదేవి, సతీష్ దంపతులను దుశ్శాలువా కప్పి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. చేనేత సొసైటీ భవన నిర్మాణానికి పంచాయతీ అనుమతులు కోరుతూ వినతిపత్రాన్ని సర్పంచ్‌కి అందజేశారు. వెంటనే అనుమతి ఇస్తూ పంచాయతీ చేసిన తీర్మాణం కాపీని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, చేనేత కార్మిక నాయకులు బళ్ల నాగసతీష్, ఆశపు వీరభద్రరావు, తాళ్ల మల్లికార్జునరావు, కారుపర్తి గిరిజాపతి, కాశిన అప్పారావు, కడి సూర్యప్రకాశరావు, కొప్పు రామన్న, గుమ్మడి నీలకంఠేశ్వరరావు, పుత్సల చిన వెంకటేశ్వర్రావు పాల్గొన్నారు.

పలు చోట్ల స్వమిత్వ సర్వే గ్రామ సభ

ప్రజాశక్తి - రామచంద్రపురం

సభలో మాట్లాడుతున్న సర్పంచ్ పిల్లి రాంబాబు

కె.గంగవరం మండలంలోని యర్ర పోతవరం గ్రామంలో సోమవారం స్వమిత్వ సర్వే గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ పిల్లి రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఎంపిడిఒ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ పంచా యతీ పరిధిలోని గ్రామ కంఠాల్లో ఉన్న ఇళ్లు, స్థలాలకు ప్రాపర్టీ కార్డులు జారీ చేసే ముందు గ్రామ ప్రజల నుంచి అభ్యంతరాలు ఏమైనా ఉంటే అధికారులకు తెలియజేయాలని సూచించారు. సర్పంచ్ పిల్లి రాంబాబు మాట్లాడుతూ గ్రామంలో నివసించే ప్రజలకు తమ భూములపై చట్టబద్ధమైన యాజమాన్య హక్కులు ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు రాకుండా చేసేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ సాపిరెడ్డి విశ్వనాథ బాలాజీ, రీసర్వే మురళి, పంచాయతీ కార్యదర్శి ఎన్.జయరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అలాగే రామచంద్ర పురం మండలంలోని నరసాపురపుపేట, భీమక్రో సుపాలెం పంచాయతీలలో స్వామిత్ర గ్రామ సభలు నిర్వహించారు. గ్రామసభల్లో ఎంపిడిఒ కె.పద్మజ్యోతి, డిప్యూటీ ఎంపిడిఒ ఎం.శివప్రసాద్, ఆయా పంచాయతీ కార్యదర్శులు కెవి.శ్రీనివాస్, డి.శ్రీనివాస్, ఎస్.సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

50 మందిని కాపాడి మృతి చెందిన డ్రైవర్

ప్రజాశక్తి - ఆలమూరు

మృతి చెందిన డ్రైవర్ నారాయణరాజు

జాతీయ రహదారిపై మడికి వద్ద ఒక స్కూల్ బస్ డ్రైవర్ 50 మంది విద్యార్థులను కాపాడుతూ తనువు చాలించిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ జి.నరేష్ తెలిపిన వివరాలు ప్రకారం...రాజమహేంద్రవరం గైట్ ఇంజనీరింగ్ యూనివర్సిటీ బస్ డ్రైవర్గా మండలంలోని మడికికి చెందిన దెందుకూరి నారాయణరాజు (60) పని చేస్తున్నాడు. రోజువారీ దినచర్యలో భాగంగా సోమవారం విద్యార్థులను యూనివర్సిటీకి బస్సులో తరలిస్తుండగా మడికి 216-ఎ జాతీయ రహదారిపై వెళుతూ డ్రైవర్ నారాయణ రాజు అస్వస్థతకు గురయ్యాడు. అకస్మాత్తుగా నారాయణ రాజుకు గుండె పోటు రావడంతో బస్సును క్షణాల్లో బస్సును ఆపి క్రిందకు దిగి జాతీయ రహదారి డివైడర్‌లో ఒక్కసారిగా కుప్పకూలిపోయి నాడు. విద్యార్థులు గమనించి సేఫ్టీ హైవే పెట్రోలింగ్ సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన చేరుకుని ఆసుపత్రికి తరలించే తరుణంలో మార్గమధ్యలోనే నారాయణరాజు ప్రాణా లను కోల్పోయారు. అయితే డ్రైవర్ నారాయణరాజు తను చనిపోతూనే 50 మంది విద్యార్థులను ప్రాణాపాయం నుంచి రక్షించినందుకు నివాళులు అర్పించారు. విద్యార్థులతో గౌరవంగా నడుచుకుంటున్న నారాయణరాజు వారి కళ్ళ ఎదుటే చని పోవడం విద్యార్థులు జీర్ణించుకోలేక కన్నీరు పర్యంతం అయ్యారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. దీంతో మడికిలో విషాదఛాయలు అలుముకున్నాయి. నారాయణ రాజుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారులు ఇరువురికి ఇంకా వివాహం కాలేదు.

ఆలమూరు మండలాన్ని 'తూర్పు'లో కలపాలి

ప్రజాశక్తి - ఆలమూరు



నిరసన వ్యక్తం చేస్తున్న జెఎసి నాయకులు

ఆలమూరు మండలాన్ని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి విడదీసి తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని మండల జెఎసి నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ఎంపిడిఒ ఎ.రాజు, తాహాశీల్దార్ ప్రకాష్‌బాబులకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాల పునర్విభజన కమిటీ సభ్యుడు మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లా కేంద్రమైన అమలాపురం చాలా దూరంగా ఉందని రాజమహేంద్రవరం అయితే మాకు అందుబాటులో ఉంటుందని అన్నారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు. తొలుత జెఎసి ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు.

కార్టూ'నిజం'



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

తొలకరి పంట ధాన్యం కొనుగోలుకు అవసరమైన కేంద్రాన్ని మండలంలోని ద్రాక్షారామలో సోమవారం ఎఎంసి ఛైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, జనసేన ఇన్‌ఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. నియోజవర్గంలో 62 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు వివరించారు. రామచంద్రపురం మండలంలో 21, కె గంగవరం మండలంలో 19, కాజులూరు మండలంలో 22 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తూనే పంటకు తగ్గ గిట్టుబాటు ధర కల్పిస్తున్నామని వెల్లడించారు. ఎఎంసి ఛైర్మన్ అక్కల రిశ్వంతరాయ్ మాట్లాడుతూ 2025-26 ఖరీఫ్‌కు సంబంధించి 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సేకరణ లక్ష్యంగా ఆర్ఎస్‌కెలు కృషి చేస్తాయన్నారు. ఏ గ్రేడ్ రకానికి క్వింటాకు రూ.2,389లు, సాధారణ రకానికి రూ.2,369లుగా ప్రభుత్వం ధర నిర్ణయించిందన్నారు. రైతులకు ఇతరత్రా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 83094 32487,94416 92275 నెంబర్ల కు, టోల్ ఫ్రీ నెంబర్ 1967 నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎడిఎ బి.నాగకుమార్, ఎఇ మణిదీప్, ఎఎంసి వైస్ ఛైర్మన్ దడాల నాగార్జున, నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, ద్రాక్షారామం పిఎసిఎస్ అధ్యక్షులు ముప్పనపల్లి గణేష్, ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శీను బాబు, ఏఎంసీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు రత్నకుమారి

గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని అంగర పిహెచ్‌సిలో సోమవారం గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. పిఎం సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ పి.రత్నకుమారి ఆధ్వర్యంలో గర్భిణులకు రక్త, ఇతర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వారిలో ముగ్గురుని హైరిస్క్ గర్భిణులుగా గుర్తించి కపిలేశ్వరపురం సిహెచ్‌సికి రెఫరల్ చేసినట్లు డాక్టర్ రత్నకుమారి తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణులు చేయించుకోవాల్సిన హెల్త్ చెకప్ ప్రాముఖ్యత, వేక్సినేషన్, ప్రసవ ప్రణాళిక, ఆసుపత్రి ప్రసవం ప్రాముఖ్యత, 102, 108 వాహనాల వినియోగం, ఇ-జెఎస్‌వై, ఆరోగ్య ఆసరా, తదితర అంశాలపై డాక్టర్ రత్నకుమారి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జె మల్లికార్జునుడు, డిప్యూటీ హెచ్ఇఒ బి.రామారావు, హెల్త్ సూపర్‌వైజర్ నానిబాబు, హెల్త్ విజిటర్ టి.మేరీమణి, స్టాఫ్ నర్స్ జె.బంగారుపాప, ఇతరులు పాల్గొన్నారు.

పార్కు పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పార్కును పరిశీలిస్తున్న ఆర్‌డిఒ మాధవి

ఉప్పలగుప్తంలో ఏర్పాటుచేసిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ) పార్కు అభివృద్ధి పనులను మంగళవారం సిఎం చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. పార్క్ ఏర్పాట్ల పనులను సోమవారం ఆర్‌డిఒ కె.మాధవి, ఎపిఐఐసి డిజెడ్ఎం పద్మజ, డిఐఒ అరుణ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డ్వామా ఎపీడీ డి.రాంబాబు, తహాశీల్దార్ విఎస్.దివాకర్ ఇతర శాఖల అధికారులు పరిశీలించారు. ఈ పార్కులతో కొబ్బరి, కోకో, మత్స్య ఆధారిత పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ పరిశీలనలో స్థానిక సర్పంచ్, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, డిప్యూటీ తహాశీల్దార్ జి.లలిత, డిప్యూటీ ఎంపిడిఒ ఎస్.రామకృష్ణ, ఆర్ఐ జి.నాగూర్ మీరాసాహెబ్, ఎపిఒ ఎం.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళలపై దాడి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలో దళిత మహిళలపై పెత్తందారులు దాడి చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు బాధితులు తెలిపిన వివరాలివి. మండలంలోని చేబ్రోలు ఆదర్శ కాలేజీ సమీపంలో తిరగటి కుమారికి చెందిన మూడు సెంట్ల భూమిలో సోమవారం జ్యోతుల వీరబాబు తను అనుచరులు ఐదుగురుతో కలిసి ఫెన్సింగ్ వేశారు. దీంతో ఉదయం తిరగటి కుమారి, అక్క కడారి చక్రమ్మ, బావ కడారి శ్రీను మా స్థలంలో ఫెన్సింగ్ ఎందుకు వేసారని అడగగా జ్యోతుల వీరబాబు వారి అనుచరులు ఐదుగురు కలిసి విచక్షణారహితంగా మహిళలను చూడకుండా చేతులతో కాళ్లతో ఎక్కడి పడితే అక్కడ కొడుతూ ఇనుప రాడ్లతో దాడికి ఎగబడ్డారు. ఈ దాడిలో ఇద్దరికి గాయాలయ్యాయి దీనిపై తిరగట్టి కుమారి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. మహిళలపై విచక్షణా రహితంగా దాడి చేయడాన్ని దళిత సంఘాల నాయకులు ఖండవల్లి లోవరాజు తీవ్రంగా ఖండించారు. దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

నేరాలు ఘోరాలు

మహిళ మెడలో పుస్తెలతాడు అపహరణ

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండల పరిధిలోని కుండలేశ్వరంలోని కుండలేశ్వరుని దేవస్థానానికి వచ్చిన ఒక యాత్రికురాలు మెడలోని ఏడు కాసుల బంగారు పుస్తెల తాడును బైక్‌పై వచ్చిన దుండగుడు లాక్కుపోయారు. తూర్పు గోదావరి జిల్లా నలజర్ల మండలం చోడవరం నుంచి కుండలేశ్వరుని దర్శనానికి 40 మంది భక్తులు ఆర్యవైశ్య సంఘం తరపున బస్సులో వచ్చారు. దర్శనం అనంతరం వారు గుడి నుంచి పుష్కర ఘాట్ వైపు నడుచుకుంటూ వస్తుండగా మోటార్ సైకిల్‌పై వచ్చిన అగంతకుడు గుళ్లపూడి రత్నకుమారి మెడలో ఉన్న ఏడు కాసుల బంగారు పుస్తెలతాడును లాక్కొని పారిపోయాడు. సంఘటనతో ఉలిక్కిపడిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. బాధితురాలు గుళ్లపూడి రత్నకుమారి, స్థానికుల నుంచి వివరాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. ఆలయానికి వచ్చిన భక్తులను లక్ష్యంగా చేసుకుని దొంగలు ఈ దారుణానికి పాల్పడడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎదురెదురుగా ఢీకొన్న బస్సు, లారీ

ప్రజాశక్తి-పెద్దాపురం

పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో సోమవారం బస్సు, లారీ ఎదురు ఎదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. ప్రమాదానికి గురైన వాహనాలు రోడ్డుపై నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో సామర్లకోట-ప్రత్తిపాడు రహదారిలో వాహనాలు నిలిచిపోయాయి. ఎస్ఐ వి.మౌనిక సంఘటనా స్థలానికి వెళ్లి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

హత్య కేసులో జీవిత ఖైదు

ప్రజాశక్తి- గోకవరం

హత్య కేసులో నిందితునిపై నేరం రుజువు కావడంతో జీవితఖైదు, రూ.15వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోకవరం మండలం బాలాజీ పేటకు చెందిన విరోధి శ్రీను భార్యతో బలిజ శ్రీను వివాహేతర సంబంధం పెట్టుకున్నారు. ఈ క్రమంలో విరోధి శ్రీనును అడ్డు తొలగించాలనుకున్నాడు. 2020 డిసెంబర్ 30న తెల్లవారుజామున 5:30 గంటలకు పొలం పనులు నిమిత్తం రంప ఎర్రంపాలెం తోటలోకి తీసుకెళ్లి హత్య చేశాడు. మృతిని సోదరుడు అప్పారావు గోకవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ చెన్నారావు కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ పవన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిందితుడు బలిజ శ్రీనును అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఈ మేరకు ఛార్జ్ షీటు దాఖలు చేశారు. నేరం రుజుకు కావడంతో జీవితఖైదు, జరిమానా విధించారని డిఎస్‌పి శ్రీకాంత్, సిఐట సత్యకిషోర్, ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.

బైకు దహనంపై కేసు నమోదు

ప్రజాశక్తి -గోపాలపురం

బైకుకు నిప్పు దహనం చేసిన ఘటనపై కేసు నమోదు చేశామని ఎస్ఐ పి.మనోహర్ తెలిపారు. గత నెల 27వ తేదీన అర్ధరాత్రి మండలంలోని కొవ్వూరుపాడు గ్రామంలో జొన్నాడ మురళి ఇంటి వద్ద ఉన్న రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై డీజిల్ పోసి దగ్ధం చేశారు. బైకు యజమాని దీనిపై ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టామన్నారు.

కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడు మృతి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

కుక్కల దాడిలో గాయపడిన బాలుడు సోమవారం మృతి చెందాడు. మండలంలోని కొడవలి గ్రామానికి చెందిన కొలిపే నాగేశ్వరరావు, రత్నం కుమారుడు కులిపే భరత్ (3)ను నెల రోజుల క్రితం ఇంటి బయట ఆడుకుంటుండగా కుక్క కరిచింది. దీంతో వెంటనే ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌లో చేర్చగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి రాత్రి మృతి చెందాడు.

ప్లేట్లు, గ్లాసులు అందజేస్తున్న దాతలు

ప్లేట్లు, గ్లాసుల బహూకరణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

భీమేశ్వర స్వామి ఆలయంలో జరిగే నిత్య అన్నదానానికి విజయవాడకు చెందిన దాతలు ఉప్పలగుప్తపు రామమోహన్‌రావు, ఉప్పలగుప్తంకు చెందిన చంద్రశేఖర్, ఖమ్మంకు చెందిన కుందా సత్యనారాయణ, బోగోజు పురుషోత్తం సముద్రం, దంపతులు, కొంకుదురు వాస్తవ్యులు సత్తి శ్రీకాంత్ రెడ్డి , కోలగం పులగం శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, దాడి చంద్రారెడ్డి సంయుక్తంగా 825 స్టీల్ ప్లేట్లు 300 స్టీల్ గ్లాసులు, వడ్డించుటకు బండిలో స్టీల్ బండ్లు సోమవారం కార్యనిర్వహణ అధికారి అల్లు వెంకట దుర్గాభవానికి అందించారు.

దాణా సరఫరాకు వినూత్న చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

జిల్లాలో తక్కువ ధరతో పశు దాన అభివృద్ధి, పాల పరిశ్రమలో పురోగతిని సాధించేందుకు వినూత్నంగా చర్యలు తీసుకోవడం శుభపరిణామమని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో పశుసంవర్ధక శాఖ, పిఎసిఎస్ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పశువుల దాన పంపిణీ పథకం విధివిధానాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పశువుల సంతతి, పాల దిగుబడులు పెంపకానికి వివిధ కంపెనీల సమన్వయంతో సరసమైన ధరలక పోషక విలువలు గలిగిన పశుదాన సరఫరాకై జిల్లా యంత్రాంగం వినూత్నంగా చర్యలు తీసుకుందన్నారు. జిల్లాలో పశు దాన అభివృద్ధి ద్వారా పాల పరిశ్రమ పురోగతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పశు సంక్షేమ కార్యక్రమాల, పాల ఉత్పత్తి వార్షిక వృద్ధి, పాల ఉత్పాదకతను పెంపొందించేందుకు పశువుల దాన పథకం ఎంతో ఉపకరిస్తుందన్నారు. దానా కంపెనీలు సుమారు 50 కేజీల బస్తాకు రూ.1300 వరకు వసూలు చేస్తున్నాయని, జిల్లాలోని అన్ని ప్రయివేటు కంపెనీలతో సంప్రదింపులు జరిపి ప్రామాణికమైన పోషక విలువలు కలిగిన దాన సరైన నిష్పత్తిలో పోషక విలువలు పెంపొందించే దిశగా 50 కేజీలు కేవలం రూ.1000లకే రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు ఫ్యాక్స్ కార్యదర్శులు వారి పరిధిలో ఎంతమంది పాడి రైతులు ఎన్ని పశువులు కలిగి ఉన్నారు? రోజువారి ఒక్కొక్క పశువుకు 6 కేజీలు చొప్పున నెలకు ఎంత డిమాండ్ అవుతుంది? అధికారులు గణాంకాలు రూపొందించి తెలుపుతారని ఆ మేరకు పశు సంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో ఫ్యాక్స్ కార్యదర్శులు అనపర్తి నుంచి పశు దాన లారీని రప్పించి అక్కడికే రైతులను పిలిచి సరఫరా చేయాలని ఆదేశించారు. పాడి రైతులు తీసుకోగ మిగిలిన బస్తాలను గోదాములో నిలువలు ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమలకు శాఖ అధికారి వెంకట్రావు, ఎడి ఉమామహేశ్వర్‌రెడ్డి, జిల్లా సహకార అధికారి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

పిఎసిఎస్ పాలకవర్గం పారదర్శకతతో రైతులకు మెరుగైన సేవలు అందించి సొసైటీకి మంచి పేరు తీసుకురావాలని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ సూచించారు. సోమవారం ముక్కామల పిఎసిఎస్ ఛైర్మన్‌గా కుడిపూడి రాంబాబు, పాలకవర్గం సభ్యులుగా ప్రసాద్, సత్యనారాయణలతో ఎంఎల్ఎ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆశయాలను అనుసరించి ప్రజలకు సేవ చేయడానికి కట్టుబడి ఉండాలన్నారు. ప్రతి కార్యకర్తకు గౌరవం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినిడి వెంకటేశ్వరరావు, టిడిపి కో కన్వీనర్ సత్యనారాయణ, వివిధ పిఎసిఎస్‌ల ఛైర్మన్లు అరిగెల సూరిబాబు, ఎ.సూర్యనారాయణమూర్తి, రంపం సత్యనారాయణ, సుంకర గణపతిరావు, దొమ్మేటి సురేష్‌కుమార్, ఎఎంసి వైస్ ఛైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, నాయకులు గూడాల ఫణి, రవణం రాము, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, యనమదల రాజాబాబు, గంగుమళ్ల వీరభద్రరావు పాల్గొన్నారు.

పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా భూలక్ష్మి

ప్రజాశక్తి - పి.గన్నవరం

సిఎంకు పుష్పగుచ్ఛాన్ని ఇస్తున్న భూలక్ష్మి

రాష్ట్ర చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా మాజీ ఎంపిపి అంబటి భూలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే ఆమె కుమారుడు మణికంఠతో కలిసి మంగళగిరిలో సిఎం చంద్రబాబు నాయుడును భూలక్ష్మి మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో లభ్యమయ్యే వనరులను వినియోగించుకొని చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుపై దృష్టి సారిస్తానన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన నియోజకవర్గ నాయకులు, సిఎం చంద్రబాబులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి పార్టీల శ్రేణులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

తాత్కాలిక ఉద్యోగులకు జీతాల చెల్లింపు

ప్రజాశక్తి - మామిడికుదురు

జీతాల చెక్కును అందిస్తున్న ఛైర్మన్ ఈలి శ్రీనివాస్

నగరం పిఎసిఎస్ పరిధిలో రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తాత్కాలిక పద్ధతిపై విధులు నిర్వహించిన 9 మంది సిబ్బందికి సోమవారం జీతాలు అందజేశారు. స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో ఛైర్మన్ ఈలి శ్రీనివాస్ చేతుల మీదుగా సిబ్బందికి రూ.2.10 లక్షల విలువైన చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మట్ట సత్తిబాబు, కాకి శ్రీనివాస్, సిఇఒ అడబాల పెద్దిరాజు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పెంపు

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ శ్రీకర్

ప్రజాశక్తి - కొత్తపేట

నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలను పెంపుదల చేస్తున్నట్లు ఆర్‌డిఒ పి.శ్రీకర్ తెలిపారు. సోమవారం ఆర్‌డిఒ అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో సమావేశం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రతిపాదనలో భాగంగా 12 వందల మంది ఓటర్ల కన్నా ఎక్కువ సంఖ్య గల పోలింగ్ కేంద్రాల్లో అదనపు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముఖ పత్రం, లొకేషన్ మార్పులు, ఇతర వివరాలను వివరించారు. నియోజకవర్గంలో ప్రస్తుతం 262 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. వీటికి అదనంగా ఆత్రేయపురం మండలంలో రెండు, రావులపాలెం మండలంలో ఆరు, కొత్తపేట మండలంలో ఆరు, ఆలమూరు మండలంలో ఒక పోలింగ్ కేంద్రాన్ని కొత్తగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి - అంబాజీపేట

ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సుమప్రియ

ముక్కామల పిహెచ్‌సిలో పిఎం సురక్షిత మాతృత్వ అభియాన్‌లో గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ కె.సుమప్రియ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. గర్భిణులు వైద్యులు సూచించిన పోషకాహారం తీసుకుంటే పుట్ట బోయే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, సిహెచ్ఒ రవికుమార్, స్టాఫ్ నర్సులు ,ల్యాబ్ టెక్నీషియన్ పాల్గొన్నారు.

ముమ్మరంగా వరి కోతలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

హార్వెస్టర్‌తో వరి కోతను కోస్తున్న రైతులు

నియోజకవర్గంలో ముమ్మరంగా కోతలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉండటంతో రైతన్నలు మాసోళ్లు చేసి ఉన్న కాడికి దక్కించుకోవాలని తొలకరి పనులలో వేగం పెంచారు. హార్వెస్టర్ల సహాయంతో రాత్రి పగలు తేడా లేకుండా పెద్ద ఎత్తున వరి కోతలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు కె.గంగవరం మండలంలో సుమారు వెయ్యి ఎకరాల్లో వరి కోతల పూర్తి చేయగా రామచంద్రపురం మండలంలో 2000 ఎకరాల వరకు కోతలు పూర్తి చేశారు. బాగా నేలను అంటిన వరి చలన మాత్రం సాంప్రదాయబద్ధంగా వ్యవసాయ కూలీలతో కోయిస్తున్నారు. కూలి పనులు ధరలు 1000 నుండి 1500 పలుకుతుండగా హార్వెస్టర్లకు గంటకు రూ.3 వేల ధర చెల్లిస్తున్నామని రైతులు తెలిపారు. అయితే తుపాను ప్రభావంతో పడిపోయిన వర్షాలకు ఎక్కువ సమయం పట్టడంతో హార్వెస్టర్లకు మూడు గంటల సమయం పడుతుందని, దీంతో ఎకరాకు రూ.9 వేల వరకూ కోత ఖర్చు అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ కూలీలకు ధరల పెరగడంతో మరింత ఖర్చులు పెరిగాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అయినప్పటికీ ఉన్న కాడికి మాసూళ్లు చేసుకుని ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతన్నలు సాయశక్తుల ప్రయత్నాలు చేస్తున్నారు. మరో మూడు వారాల్లో వాతావరణం అనుకూలిస్తే వరి కోతలు పూర్తవుతాయని వ్యవసాయ అధికారులు అంచనాలు వేస్తున్నారు.

విద్యార్థి కుటుంబానికి ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - అంబాజీపేట

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ గిడి, కారెం

ప్రమాదవశాత్తు గోదావరిలో మృతి చెందిన పుల్లేటికుర్రుకు చెందిన విద్యార్థి నామాడి బన్ను కుటుంబాన్ని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ సోమవారం పరామర్శించారు. బాలుని మతదేహంపై పూలమాలను వేసిన నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంఎల్ఎ అన్నారు. అలాగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. బాలుని మృతదేహానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కారెం కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జల్లి బాలరాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

భవిత కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర బృందం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థుల రికార్డులను పరిశీలిస్తున్న రాష్ట్ర బృందం

స్థానిక భవిత కేంద్రాన్ని రాష్ట్ర బృందం సోమవారం తనిఖీ చేసింది. రికార్డులను పరిశీలించి విద్యార్థి ఐఇపితో పాటు విద్యార్థి పేరు అడిగి తెలుసుకున్నారు. ఫిజియోథెరపీ ద్వారా విద్యార్థులు సాధించిన ప్రగతిని స్వయంగా తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఆర్టిజం సెంటర్ ఏర్పాటుకు అవసరమైన పరిస్థితులు ఉన్నాయా? లేవా? అనే అంశాన్ని పరిశీలించారు. చిన్నారుల అచీవ్మెంట్స్, యాక్టివిటీస్‌తో పాటు రీడింగ్ మరియు రైటింగ్ స్కిల్స్‌ని నోట్ బుక్స్ చెక్ చేసి పరిశీలించి, ఉపాధ్యాయుల పని తీరును అభినందించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ స్టేట్ పీడీ రాజేంద్రప్రసాదరెడ్డి మాట్లాడుతూ వైకల్య లోపం కలిగిన చిన్నారుల మానసిక పరివర్తనలో మార్పు తీసుకురావడంలో భవిత కేంద్రాలు దిక్సూచిగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో స్టేట్ కో ఆర్డినేటర్ నరసింహ, జిల్లా కో ఆర్డినేటర్ ఎంవివి.సత్యనారాయణ, అకడమిక్ మానిటరింగ్ అధికారి రాంబాబు, ఎఐఆర్‌పి టీచర్లు రమాదేవి, శ్రీలక్ష్మి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ ప్రదర్శన

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఐదో తరగతి విద్యార్థి చిర్రా రంజితను హత్య చేసిన నిందితుడు పేయ్యల శ్రీనివాసును కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం పట్టణంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన రాజగోపాల్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు మీదుగా మార్కెట్ సెంటర్, రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వరకూ సాగింది. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, బాలికలకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి బి.సిద్దు మాట్లాడుతూ మహిళలకు ఎన్ని రక్షణ చట్టాలు ఉన్నా చివరికి నిందితులకు బలవుతున్నారని, చిన్నారిని అమానుషంగా హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆవాజ్ ప్లస్ 24 సర్వే

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని సూర్యారావుపేటలో సోమవారం గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఆవాజ్ ప్లస్ 24 సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి యొక్క స్థితిగతులను ఆవాజ్ యాప్‌లో లబ్ధిదారుల వివరాలను నమోదు చేశారు. ఈ యాప్‌లో లబ్ధిదారులుగా ఉన్న వారి వివరాలలో భాగంగా ఆధార్, జాబ్ కార్డ్, పొజిషన్ సర్టిఫికెట్, రేషన్ కార్డ్‌ల వాటి జిరాక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాలా సాయిబాబు, వర్క్ ఇన్‌స్పెక్టర్ పి.సత్యశ్రీనివాస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అజయ్‌కుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బాలిక కిడ్నాప్ కలకలం

ప్రజాశక్తి - అమలాపురం

కిడ్నాప్‌కు గురియైన బాలిక

కిడ్నాప్ చేసిన యువకుడు

పట్టణంలో సోమవారం బాలిక కిడ్నాప్ ఘటన కలకలం రేపింది. స్థానిక ఐమైండ్స్ పాఠశాలలో చదువుతున్న కముజు నిషిత (10)ను గుర్తు తెలియని వ్యక్తి అపహరించినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా, ముంగండకు చెందిన బాలిక దూరపు బంధువు మట్టపర్తి మీరాసత్యమూర్తి(చంటి) బాలికను కిడ్నాప్ చేసినట్లు గుర్తించారు. చంటిపై గతంలో పలు నేరారోపణలు ఉన్నట్లు బంధువులు చెబుతున్నారు. కిడ్నాపర్ చంటి కాకినాడలోని ఓ మొబైల్ దుకాణంలో మొబైల్ ఫోన్ కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆ సమయంలో ఆ బాలిక ఏడవడంతో చంటి మొబైల్ ఫోన్, సిమ్ కార్డును అక్కడే వదిలి పాపను తీసుకుని పరారైనట్లు తెలిపారు. ఈ ఘటనపై అమలాపురం పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు ప్రారంభించారు. పాపను సురక్షితంగా రక్షించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి.

ఉద్యోగులకు సత్కారం

ప్రజాశక్తి - మామిడికుదురు



ఉద్యోగులను సత్కరిస్తున్న సర్పంచ్

మొంథా తుపాను సమయంలో ప్రజలకు సేవలందించిన పలువురు ఉద్యోగులను సర్పంచ్ గౌస్ మొహద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. పంచాయితీ కార్యదర్శి డి.కృష్ణాజీతో పాటు సచివాలయ ఉద్యోగులు, పంచాయితీ సిబ్బంది, హెల్త్ ఉద్యోగులు, స్వీపర్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఇంటి మహేంద్ర, అప్పన రామకృష్ణ, మట్టా సత్తిబాబు, సాపే ఎకాశి, రుద్ర శీను, విఠల్ పాల్గొన్నారు

సర్టిఫికెట్ పడిపోయినది

ది. 02-11-2025న గిడ్డి ఈశ్వర్ బాబు, తండ్రి: సూర్యనారాయణ, కాట్రేనికోన మండలం, చెయ్యేరు పంచాయతికి చెందిన నేను 1994లో 10వ తరగతి పూర్తి చేసియున్నాను. ఇటీవల నా ఒరిజినల్ మార్కు లిస్టులను జిరాక్స్ నిమిత్తము మోటారు సైకిల్‌పై ఇంటి నుండి కాట్రేనికోన సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఎస్ఎస్‌సి మార్క్ లిస్ట్ ఒరిజినల్ సర్టిఫికెట్ పడిపోయినది. వెంటనే మార్కుల లిస్ట్ కోసం వెతకగా దొరకలేదు. నా మార్కుల లిస్ట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు: గిడ్డి ఈశ్వర్‌బాబు
తండ్రి సూర్యనారాయణ,
చెయ్యేరు అగ్రహారం, డోర్ నెంబర్. 7-7,
గిడ్డివారి పేట, కాట్రేనికోన మండలం,
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్ నెం.87901 49608

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 471 of 2025 in ARBITRATION CASE No.1111 of 2022
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) కాకినాడ-5 బ్రాంచ్ తరపున రికవరీ ఇన్‌ఛార్జ్ ఆఫీసర్ మరియు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ దుర్గాప్రసాద్ పి.ఎస్.ఆర్., వయస్సు 40 సం॥లు, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ ...డి.హెచ్.ఆర్
మరియు
శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ట్రాన్స్‌పోర్ట్ తరపున ప్రొప్రయిటర్ చిట్టూరి నాగరాజు అండ్ అదర్స్ ...జె.డి.ఆర్స్ టు
జె.డి.ఆర్-2: వాసంశెట్టి శ్రీనివాసరావు, భర్త: తాతారావు, వయస్సు: 40 సం॥లు, వ్యాపారం, డోర్ నెం.1-56, దుర్గ గుడి వద్ద, వలసపాకల, కాకినాడ, కాకినాడ జిల్లా, కాకినాడ జె.సి.జె.సి.లిమిట్స్

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో 2వ జె.డి.ఆర్./ ప్రతివాది అయిన మీకు మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 43 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు 2వ జె.డి.ఆర్. అయిన మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు ఇ.పి. 17-11-2025 తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన, పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పుట్రేవ్ అజేయ్‌కుమార్,
కడలి దుర్గార్జున్, పిల్లి రేవతిదేవి, అడ్వకేట్స్,
కాకినాడ మహమ్మద్ ఆలీ వీధి, గాంధీనగర్,
ది.11-11-2025 కాకినాడ. సెల్: 94944 85234

SUMMONS
(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT JUDGE: KAKINADA
A.S.No.74 of 2025
Between :
Aradadi Suryavathi ..Appellant/Plaintiff
and
1) Pesangi Krishna Veni
2) Pesangi Padmaraju
3) Pesangi Sivamani ...Respondents/Defendants
To,
Pesangi Padmaraju, S/o. (late) Lovaraju, aged 25 years, R/o.Door No. 44-15-56, Lane of Opp. Rampam Mill, Nagarajupeta, Jaganadhapuram, Kakinada, Kakinada Urban, East Godavari District. **(Respondent No.2)**
That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that you shall appear before the Hon'ble Court on **17-11-2025** either in person or through your advocate at **10.30 A.M,** if you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble Court dated:04-11-2025
BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street,
KAKINADA. Cell: 9848945055

In the Court of the III Additional District Judge at Kakinada
O.S. No. 86/2018
Between:
Anupoju Satyanarayana ***...Plaintiff***
AND
Mathurthi Ratna Kumari & others ***...Defendants***
To:
D-6: Mathurthi Brahmaji, S/o. (late) Satyanarayana, R/o. Inam, Tallarevu Mandal, Kakinada District.
D-7: Mathurthi Govindamma @ Padma, W/o. (late) Vara Prasadu, House wife, Tallarevu, Tallarevu Mandal, Kakinada District.
D-10: Girijala Varalakshmi, W/o. Nageswara Rao, House wife, Tanuku, Tanuku Mandal, West Godavari District.
D-13: Pedapati Baby, W/o. Achari, House wife, Marteru, Tanuku Mandal, West Godavari District.

పై నెంబరు దావాలో 6వ, 7వ, 10వ మరియు 13వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 18-11-2025 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
టి.వి.నరసింహారావు, అడ్వకేట్
కొత్తపేట, సెల్: 9849083925

మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఏ.నెం.608 / 2023
ఐ.ఏ.నెం.572 / 2019
ఐ.పి.నెం.7 / 2004
పిటిషనర్స్: కొప్పన చిన రాముడు అనే బులి రామన్న (డైడ్) వగైరా
రెస్పాండెంట్స్: పిల్లా సీతాలక్ష్మి వగైరా
To:
8వ రెస్పాండెంట్:
ఎలుగుబంటి కన్నయ్యమ్మ, భర్త: సుబ్బారావు, వేమగిరి, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
పై నెంబరు ఐ.ఏ. నెం. 572/2019 లో చనిపోయిన 1వ పిటిషనర్‌నకు 2 నుండి 4 పిటిషనర్స్‌లను వారసులుగా చేర్పించమని పై నెంబరు ఐ.ఏ. నెం. 608/2023 దాఖలు చేసినందున, అందులో మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ది.13-11-2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ తరపు ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించడమగును.
జి.వి.ఎస్.నారాయణ
పిటిషనర్స్ తరపు అడ్వకేట్, పెద్దాపురం.
సెల్:9848064121

మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఏ.నెం.609 / 2023
ఐ.ఏ.నెం.573 / 2019
ఐ.పి.నెం.7 / 2004
పిటిషనర్స్: కొప్పన చిన రాముడు అనే బులి రామన్న (డైడ్) వగైరా
రెస్పాండెంట్స్: పిల్లా సీతాలక్ష్మి వగైరా
To:
8వ రెస్పాండెంట్:
ఎలుగుబంటి కన్నయ్యమ్మ, భర్త: సుబ్బారావు, వేమగిరి, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
పై నెంబరు ఐ.ఏ. నెం. 573/2019 లో చనిపోయిన 1వ పిటిషనర్‌నకు 2 నుండి 4 పిటిషనర్స్‌లను వారసులుగా చేర్పించమని పై నెంబరు ఐ.ఏ. నెం. 609/2023 దాఖలు చేసినందున, అందులో మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ది.13-11-2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ తరపు ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించడమగును.
జి.వి.ఎస్.నారాయణ
పిటిషనర్స్ తరపు అడ్వకేట్, పెద్దాపురం.
సెల్:9848064121

మహారాజశ్రీ ఏజెంట్ టు గవర్నమెంట్- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి వారి కోర్టు నందు
O.S. No 56 / 2020
BETWEEN:
యం.ఆర్.కె. చౌదరి ...వాది
మరియు
డి13) లక్ష్మీ సుభద్ర
డి15) యం. సురేష్ కుమార్ మరియు ఇతరులు ...ప్రతివాదిలు
TO,
డి13) లక్ష్మీ సుభద్ర, భర్త: లేటు యం. రామారావు, వయస్సు: 70 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: గన్నవరం గ్రామం, ఎటపాక మండలం, తూ.గో. జిల్లా
డి15) యం. సురేష్ కుమార్, తండ్రి: లేటు యం. రామారావు, వయస్సు: 50 సం॥లు, వృత్తి: ప్రైవేట్ సర్వీస్, నివాసం: తోటపల్లి గ్రామం, ఆధిత్య కాన్వెంట్ ఎదురు, ఎటపాక మండలం, తూ.గో. జిల్లా
వాది మీపై పైన తెలిపిన పార్టీషన్ దావా దాఖలు చేసియున్నారు. దావాపై మీకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో మీరు ది:21-11-2025 తేదీన ఉదయం 10:30 గం॥లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గానీ హాజరై అభ్యంతరములు చెప్పుకోగలరు. లేనియెడల మీ పరోక్షములో తీర్మాణం చేయబడు తుందని తెలియజేయడమైనది.
వాయిదా : 21-11-2025
//కోర్టు వారి అనుమతితో//
కొత్తగూడెం ఇట్లు
08-11-2025 లక్కినేని సత్యనారాయణ
న్యాయవాది, కొత్తగూడెం
సెల్: 9440144989